# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 8 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 8, 2023

MULUGU JAYASHANKAR BHUPALPALLY

పేజీలు PAGES : 12




ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంతో శ్రేణులతో కలిసి సంబురాల్లో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు, పార్టీ నేతలు

# రెవెన్యూ డివిజన్‌గా ఏటూరునాగారం

- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- హామీ ఇచ్చిన 10 రోజులకే ఆదేశాలు
- ఆరు మండలాలతో ఏర్పాటు
- నెరవేరిన ప్రజల కల
- హర్షం వ్యక్తం చేసిన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

IV

ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం జీవో జారీ చేసింది. ఈ మేరకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మంత్రి హరీశ్‌రావు గత నెల 28న ములుగు సభలో ప్రకటించిన పది రోజుల్లోనే జీవో జారీ అయింది. ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం(నూ) కలుపుతూ రెవెన్యూ డివిజన్‌ను ప్రకటించారు. ములుగు జిల్లాలో ఒక రెవెన్యూ డివిజన్ కేంద్రం మాత్రమే ఉండగా ఏటూరునాగారంతో ఆ సంఖ్య రెండుకు పెరగనున్నది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజలను రాష్ట్ర ప్రభుత్వ నెరవేర్చింది. దీంతో ఏటూరునాగారంలో సంబురాలు మిన్నంటాయి. - ఏటూరునాగారం, అక్టోబర్ 7



చిట్యాల : తిరుమలాపూర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

## దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ

- సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు.. ప్రాజెక్టులతో పెరిగిన వరిసాగు
- ప్రజా సంక్షేమానికి నిర్విరామ కృషి.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- చిట్యాల, గణపురం, రేగొండ మండలాల్లో పలు పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చిట్యాల సివిల్ దవాఖానలో బేబీకేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

8

బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన చిటాల, గణపురం, రేగొండ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని బేబీ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, వంతెనల నిర్మాణం, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికే పట్టం కట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు భరోసానివ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

- చిట్యాల/ గణపురం/ రేగొండ, అక్టోబర్ 7

## రేపు భూపాలపల్లికి మంత్రి కేటీఆర్

- కలెక్టరేట్, పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం
- దళితబంధు, గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత
- సుభాష్‌కాలనీ మినీ స్టేడియంలో సభ
- ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మల్లూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్

# తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే..

- 70 ఏండ్లలో జరుగని అభివృద్ధి పదేండ్లలో జరిగింది
- ములుగు జిల్లాకు అదనంగా రెండు వేల 'గృహలక్ష్మి'
- అభివృద్ధికి బాటలు వేసింది సీఎం కేసీఆరే..
- జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి నాగజ్యోతి
- బీఆర్ఎస్‌లో చేరిన 400 మంది వివిధ పార్టీల నాయకులు
- హాజరైన ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు
- యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు
- పంపిణీ చేసిన రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్

- వివరాలు 8లో

# చివరి మజిలీ సాఫీగా..

- భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరిన ఐదు వైకుంఠ రథాలు
- సీడీఎఫ్ నిధుల నుంచి తెప్పించిన ఎమ్మెల్యే గండ్ర
- ఇప్పటికే పట్టణంలో రెండు, జిల్లాలో 19 వాహనాలు
- త్వరలో ప్రారంభోత్సవం
- ఆయా మండలాలకు కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

2లో




ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వైకుంఠ రథాలు